క్లుప్తంగా

'జీవిత సత్యాలు' పుస్తకం ఆవిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సభ్యులు

దేవరకొండ : రిటైర్డ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆనందమయ్య రచించిన 'జీవిత సత్యాలు' పుస్తకాన్ని శుక్రవారం దేవరకొండ పట్టణంలోని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ జీవిత సత్యాలు పుస్తకంలో ప్రతిఒక్కరూ ఆచరించాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగనూరి లింగయ్య, ఐజాక్, యూసుఫ్‌షరీఫ్, వనం బుచ్చయ్య, పురుషోత్తం, పాండరయ్య తదితరులు పాల్గొన్నారు.

అనంతరాములుకు నివాళి

మిర్యాలగూడ అర్బన్ : మండలంలోని ఆలగడప సీపీఎం నాయకులు గుండా అనంతరాములు 14 వర్ధంతిని ఆ పార్టీ మండల కార్యదర్శి ముడావత్ రవినాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతరాములు స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేసిన అనంతరాములు ఆశయాలను సాధించాలని, నేటి యువత ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పిల్లుట్ల సైదులు, బాబునాక్, గుండా నాగేంద్రప్రసాద్, రామచంద్రయ్య. వెంకటయ్య, పాపయ్య, గురువయ్య, ఇమామ్, మట్టయ్య, నారాయణ తదితరులున్నారు.

ట్రస్మా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా సాయి శ్రీనివాస్



మిర్యాలగూడ అర్బన్ : ట్రస్మా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పట్టణంలోని డాహిల్ హైస్కూల్ కరస్పాండెంట్ పోలెగాని సాయి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. శుక్రవారం తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల (ట్రస్మా) యూనియన్ ఎన్నికలు నల్లగొండ పట్టణంలోని చిన్న వెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఎన్నిక నిర్వహించారు. ఆ ఎన్నికల్లో ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. శ్రీనివాస్‌కు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రామ్మోహన్, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నిరంజన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ట్రస్మా సభ్యులు వరప్రసాద్, శ్రీకాంత్, శ్యాంసుందర్, మహ్మద్‌ఖాన్ తదితరులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు శుభాకాంక్షలు తెలిపారు.

తహసీల్దార్‌కు వినతి

డిండి : మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామ పంచాయతీని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ మండలంలోని పలువురు ప్రజలు శుక్రవారం తహసీల్దార్ ఎస్.తిరుపతయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సంర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మొత్తం 38 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలోని 21గ్రామపంచాయతీల పాలకవర్గం చెరుకుపల్లిని మండలంగా ప్రకటించాలని తీర్మానం చేశారన్నారు. ఈ విషయాన్ని గతంలో స్థానిక ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో మీసాల మల్లిఖార్జున్, వెంకటయ్య, లాలయ్య, శ్రీను, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిపాకలో పశు వైద్యశిబిరం

కొండమల్లేపల్లి : మండలంలోని పెండ్లిపాకల గ్రామంలో శుక్రవారం పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి జి.నాగయ్య 20 గేదెలకు వ్యాధి చికిత్స, 40 గేదెలకు సుడి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అనంతరం పశువులకు దూడలకు నట్టల నివారణ మందును తాగించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నిర్మల, చిరుమర్తి రవి, కిరణ్, గోపాలమిత్ర, వెంకులు, మైత్రి పద్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 15న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బీసీల రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరులమగిరి అశోక్ అన్నారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు పొలగాని వెంకటేష్ గౌడ్, ఆర్లపూడి శ్రీనివాస్, రాయించు నర్సింహా, చిలకల మురళి, గంగాధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చందంపేట ఏఈగా వినోద్

చందంపేట : మండల విద్యుత్ ఏఈగా వినోద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన ఏఈ కళ్యాణి బదిలీ కావడంతో ఆమె స్థానంలో వినోద్ బదిలీపై చందంపేటకు వచ్చారు.

24 గంటలూ విద్యుత్ సరఫరా చేయాలి


తిపురారం : సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు


వేములపల్లి : విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు, నాయకులు

త్రిపురారం : వ్యవసాయానికి 24గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ సాగర్ రోడ్డుపై పలు గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం త్రిపురారం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. ప్రభుత్వం చెబుతున్న విధంగా సాగుకు 24 గంటలు కరెంటు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పంటలు చేతికి వచ్చే సమయంలో విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రోడ్డుపై 2 కిలో మీటర్ల మేరా ట్రాఫిక్ జాం కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అనంతరం విద్యుత్ అధికారులు వచ్చి కరెంటు సక్రమంగా సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో రైతులు ధర్నాను విరమించామని తెలిపారు.

వేములపల్లి : రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, టీడీపీ పార్లమెంట్ సెక్రటరీ జడ రాములుయాదవ్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి వారు ధర్నా చేపట్టి మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయానికి సరిపడా విద్యుత్‌ను అందించకపోవడంతో వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి సాగు చేసిన పొలాలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాగుకు సరిపడా విద్యుత్‌ను అందించాలని డిమాండ్ చేశారు. విషయాన్ని ఏఈ నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా వేములపల్లి ఫీడర్ పరిధిలో అధిక లోడ్ కారణంగా విద్యుత్ సమస్య ఉందని, మాడుగులపల్లి ఫీడర్‌కు వేములపల్లిని అనుసంధానం చేసి వ్యవసాయానికి సరిపడా విద్యుత్‌ను అందిస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుట్టల శ్రీను, మల్లయ్య, పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే అహర్నిశలు కృషి


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కేటీఆర్

మిర్యాలగూడ : మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అహర్నిశలు కృషి చేస్తున్నారని రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట తారకరామారావు (కేటీఆర్) అన్నారు. నియోజకవర్గంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై రూపొందించిన పుస్తకాన్ని హైదరాబాద్‌లో శుక్రవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలు మూడోసారి భాస్కర్‌రావును గెలిపించాలని ఆయన కోరారు. మంత్రి కేటీఆర్ వెంట మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రనాయక్‌లు ఉన్నారు.

శిలాఫలకం లేకుండా శంకుస్థాపనలు ఎలా?


మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్

హాలియా : పట్టణంలో ఏర్పాటు చేయనున్న బంజారా భవన్ నిర్మాణానికి గోడమీద శిలాఫలకం లేకుండా సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ శంకుస్థాపన చేయడం దారుణమని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, త్రిపురారం మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్‌నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పాత ఐటీఐ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆలిండియా బంజారా సేవా సంఘం నాయకులతో విలేకరుల సమావేశం పెట్టించి శిలాఫలకం దుండగులు దొంగిలించారని చెప్పడం సిగ్గుచేటన్నారు. వారి వెంట నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సపావట్ పాండునాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ శంకర్‌నాయక్, తిరుమలగిరి మండల అధ్యక్షుడు కృష్ణనాయక్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మునినాయక్, నాయకులు నారాయణ నాయక్, వెంకట్రాం నాయక్, లాలునాయక్, చిన్న నాయక్, అనిల్ నాయక్, బద్రి నాయక్, కిషన్‌నాయక్, పాండు నాయక్, రవి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ


తెప్పలమడుగులో సీఆర్‌పీ శంకర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే భగత్

పెద్దవూర : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండలంలోని తెప్పలమడుగు గ్రామానికి చెందిన సీఆర్‌పీ పల్లెబోయిన శంకర్‌ను ఎమ్మెల్యే నోముల భగత్ శుక్రవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని పోతునూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గునమోని జంగయ్య తండ్రి గునమోని రాములు ఇటీవల మృతి చెందగా అతని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పోతునూరు గ్రామంలో గురువారం కుమారుని చేతిలో హతమైన తండ్రి బొడ్డు వెంకటయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జటావత్ రవినాయక్, కర్నాటి మునిరెడ్డి, బోయ నరేందర్‌రెడ్డి, మెండె సైదులు, ఎండీ. హైమద్‌అలీ, నడ్డి సత్యం, కోట సతీష్, కొండల్‌రావు, వెంకటయ్య, యాదగిరి, పల్లెబోయిన శంకర్, లక్ష్మయ్య, అంజయ్య, కొండల్ పాల్గొన్నారు.

ట్రైకార్ చైర్మన్ పరామర్శ

త్రిపురారం : మండలంలోని సత్యంపాడు తండాకు చెందిన ఇస్లావత్ కిషన్ నాయక్ హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో శుక్రవారం సమాచారం తెలుసుకున్న గిరిజన సహకార అభివృద్ధి సంస్థ(ట్రైకార్), ఆలిండియా బంజారా సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ రాంచందర్ నాయక్ కిషన్ వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక చేయూత


విద్యార్థికి నగదు అందజేస్తున్న దాతలు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన నిరుపేద విద్యార్థి కోడి శివరాం బీ ఫార్మసీలో సీటు సాధించాడు. అందులో చేరడానికి ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతుండగా ఉపాధ్యాయులు రాపోలు పరమేష్ దాతల సహకారంతో సేకరించిన రూ.27వేలను శుక్రవారం శాంతినగర్‌లో అందజేశారు. తన తోటి ఉపాధ్యాయులు, మిత్రులు, బంధువుల సహకారంతో సేకరించిన డబ్బులను అందజేసినట్లు పరమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, కార్పొరేటర్ నిస్తు వెంకటేష్, విశ్రాంతి ఉద్యోగి లక్ష్మీనారాయణ, సత్యనారాయణ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అన్నివర్గాలకు అన్యాయం


యువతతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

మాడుగులపల్లి : బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్నివర్గాలకు అన్యాయం చేసిందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో 'గడప గడపకు బీజేపీ' కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించి ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు అర్హులకు కాకుండా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకు అందుతున్నాయని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని, పోటీ పరీక్షలు సక్రమంగా నిర్వహించలేని సర్కారు ఉంటే ఎంత.. ఊడితే ఎంతని విమర్శించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. అనంతరం గడప గడపకు తిరిగి ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలని అభ్యర్థించారు. అంతకుముందు స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు నర్సింహ, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండలాధ్యక్షురాలు ఇందిర, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ నాగరాజు, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ మర్రి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శులు ఇటిక్యాల జాన్‌రెడ్డి, గుండుగుంట్ల శ్రీనివాస్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పాలి


త్రిపురారంలో ప్రచారం చేస్తున్న ఎంసీపీఐ(యూ) అభ్యర్థి కాశీ

త్రిపురారం : రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో భారీ అవినీతికి పాల్పడి ఎన్నికల్లో డబ్బులతో గెలవాలని చూస్తుందని, ఓటర్లు తగిన గుణపాఠం చెప్పాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కన్వీనర్ వనం సుధాకర్ అన్నారు. శుక్రవారం బీఎల్‌ఎఫ్ బలపర్చిన ఎంసీపీఐ(యూ) నాగార్జునసాగర్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పోతుగంటి కాశీని గెలిపించాలని కోరుతూ త్రిపురారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థలను సీఎం చేతిలో ఉంచుకొని ప్రభుత్వ అధికారులను సైతం నిర్వీర్యపరిచారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నియంత్రుత్వ పాలన సాగిస్తుందన్నారు. అనంతరం మండల కేంద్రం నుంచి హాలియాకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి నజీర్, మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, బీఎల్‌ఎఫ్ నాయకులు గోపీ, మోహన్‌నాయక్, కిరణ్, భరత్, ఆశీర్వాదం, వీరయ్య, జ్యోతి, విశాలాంధ్ర, మౌనిక, సుకన్య, మహేష్, వేణు, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార కమిటీ కార్యదర్శిగా బాలకృష్ణ

హాలియా : తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రచార కమిటీ కార్యదర్శిగా హాలియాకు చెందిన దివ్యశ్రీ రైస్ మిల్లు మేనేజింగ్ పార్టనర్ పేలపూడి బాలకృష్ణ నియమితులయ్యారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంపా నాగేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు పేలపూడి బాలకృష్ణను తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రచార కమిటీ కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రం అందజేసి శాలువాతో సన్మానించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు గంపా నాగేందర్, జిల్లా అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి. కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్‌ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ : ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులపై అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ధనావత్ సిద్ధునాయక్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా కూడా బీఆర్‌ఎస్ నాయకులు గోడ రాతలు, పోస్టర్లను అతికిస్తున్నారన్నారు. అధికారులు వాటిని వెంటనే తొలగించి, నిబంధనలను పాటించని బీఆర్‌ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనట్లయితే కలెక్టర్, ఈసీలకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాలం వెంకన్నయాదవ్, మోహన్ నాయక్, మోహన్‌రెడ్డి, కిషన్‌నాయక్, వేణు, రవీందర్‌నాయక్, శివనాయక్, వినోద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణాల వడ్డీ మాఫీ చేయాలి

అడవిదేవులపల్లి : రైతుల రుణాల వడ్డీలను తక్షణమే మాఫీ చేయాలని సీపీఎం నాయకులు ధీరావత్ రవినాయక్, బి. కోటిరెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వమించిన మండల పార్టీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రుణ మాఫీ పథకం నత్తనడకన నడుస్తుందని, కేవలం 40శాతం మంది రైతులకు మాత్రమే ఇవ్వనునట్లు తెలిపారు. మాయమాటలతోనే కేసీఆర్ పబ్బంగడుపుతున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ది చెప్పడం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి జటంగి సైదులు, నాయకులు సర్వయ్య, లలితమ్మ, రంగానాయక్, వెంకటనర్సు, కోటి నాయక్, కుమారీ, నాగరాజు, పిచ్చయ్య, అచ్చయ్య, వెంకటయ్య, ఏసు, పాపయ్య, రామతులసమ్మ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక


బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

మాడుగులపల్లి : మండలంలోని బొమ్మకల్లు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్థానిక సర్పంచ్ మారుతీ వెంకట్‌రెడ్డి, ఎంపీపీ సలహాదారు పోకల రాజు ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం


కేంద్ర పథకాలపై ప్రచారం చేస్తున్న రవికుమార్

త్రిపురారం : బీజేపీతోనే సాగర్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్‌రవికుమార్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని మాటూర్, రూప్ల తండా, హర్జా తండా గ్రామాల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడుతూ.. గిరిజనులు , ఆదివాసీలకు రూ. 900 కొట్లతో ములుగు జిల్లాలో ట్రైబల్ యునివర్సిటీకి ఆమోదముద్ర వేశారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ప్రధాని మోదీ పాలన సాగుతుందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి అండగా ఉండి గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ ఎన్నారై కొంపల్లి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మేధారి సైదులు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రామకృష్ణ, గోవింద్, కిరణ్, వెంకట్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక


నాగరాజును అభినందిస్తున్న ప్రిన్సిపాల్

హాలియా : అనుముల మండలంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి కె. నాగరాజు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పాశం వెంకట్‌రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో ఈనెల 16, 17, 18, 19వ తేదీల్లో నిర్వహించనున్న అండర్ 19 రాష్ట్రస్థాయి పాల్గొననున్నట్లు ప్రిన్స్‌పాల్ పాశం వెంకట్‌రెడ్డి శుక్రవారం వెల్లడించారు. క్రీడల్లో మంచి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావడంతో పాటు పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాగరాజును పాఠశాల పీఈటీ కోటేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్‌ను ఓడించాలి


మాట్లాడుతున్న పల్లా నర్సింహారెడ్డి

దేవరకొండ : రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం దేవరకొండలోని పల్లా పర్వత్‌రడ్డి భవన్‌లో నిర్వహించిన నియోజకవర్గ సీపీఐ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. మతం పేరుతో దేశంలో రాజకీయాలు చేస్తూ బీజేపీ ప్రభుత్వం పబ్బం గడుపుతుందన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలు పేరు గొప్ప.. ఊరు దిబ్బలా ఉన్నాయని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో పోలె వెంకటయ్య, రమావత్ అంజయ్యానాయక్, పల్లా దేవేందర్‌రెడ్డి, ఎండీ.మైనొద్దీన్, తూం బుచ్చిరెడ్డి, కనకాచారి, కేశవరెడ్డి, వెంకటయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు


మంత్రికి మొక్క అందజేస్తున్న నాయకులు

చందంపేట : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌ఎన్ చందంపేట మండల బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీ గెలుపునకు చేస్తున్న చర్యలను మంత్రికి వివరించినట్లు చందంపేట మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు ముత్యాల రవికుమార్, గన్నెబోయిన బుజ్జయ్య, సర్పంచ్ శ్రీనునాయక్, ఎంపీటీసీ రాజునాయక్, ఎం.సైదులు, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

లారీ బోల్తా

మాడుగులపల్లి : వేగంగా వెళ్తున్న లోడ్ లారీ అదుపు తప్పి శుక్రవారం తెల్లవారుజామున కుక్కడం గ్రామ శివారులో బోల్తాపడింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు జిల్లా కనిగిరి నుంచి పిడకల లోడ్ లారీ రాత్రి హైదరాబాద్‌కు బయల్దేరింది. తెల్లవారుజామున 4 గంటల సమయంలో కుక్కడం గ్రామ శివారుకు రాగానే రాంగ్‌రూట్‌లో ట్రాక్టర్ అడ్డురావడంతో డ్రైవర్ లారీని తప్పించే క్రమంలో రోడ్డు దిగువకు దూసుకెళ్లి బోల్తాపడింది. లారీ ముందు, మధ్య యాక్సిల్స్ తునాతునకలై చక్రాలు విరిగిపడ్డాయి. ప్రమాదం నుంచి డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. ఉదయం మరోలారీ తీసుకువచ్చి సరుకును అందులో లోడ్ చేసి పంపారు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు.


కుక్కడం శివారులో బోల్తాపడిన లారీ

విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబరాలు

మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, టీచర్లు బతుకమ్మలను అందంగా పేర్చి ఆడారు. పాఠశాలలకు దసరా సెలవులు నేపథ్యంలో ముందస్తుగా ఆ విద్యా సంస్థల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

– సాక్షి, నెట్‌వర్క్


నాగార్జున సాగర్ : డీఏవీ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు


మిర్యాలగూడ అర్బన్ : కేఎన్ఎం ప్రభుత్వ కళాశాలలో..


మిర్యాలగూడ : విజేత కళాశాలలో ..


పెద్దవూర : ఆశ్రమ పాఠశాలలో..


మిర్యాలగూడ టౌన్ : లోటస్ స్కూల్‌లో..


మిర్యాలగూడ టౌన్ : నాగార్జున డిగ్రీ కళాశాలలో..


మిర్యాలగూడ : వర్డ్ అండ్ డీడ్ స్కూల్‌లో..